


'ఇన్సల్ట్... గ్రేట్ ఇన్సల్ట్... నేనసలు పెళ్ళే చేసుకోను...'

అన్నాడు దూకుడుగా గదిలోకి అడుగెట్టిన ప్రేమారావు.

'ఏ ఇల్లు బంగారం గానూ...మరి ఉప్పె వాలా తగులెడితే ఎలా...? ఇవతల నా గుండేమన్నా ఆడాలా... అక్కర్లేదా?—అది సరే ... ఏమిటింత భీష్మడివై పోయావ్...?'

అన్నాడు 'టిట్‌బిట్స్' మాగజైన్ తిరగేస్తూ—తాపీగా సిగరెట్టు కాలుస్తున్న జ్ఞానసంబంధం.

'ఇదో జ్ఞానసంబంధం...నా విషయాన్ని నువ్వసలు సీరియస్‌గా తీసుకోవడం లేదోయ్...?'

'విషయాలు సీరియస్‌గా తీసుకోవడానికి అవేమన్నా సిగరెట్టు పెట్టెలా ... ? అన్నట్టు—సిగరెట్లంటే గుర్తొచ్చింది... ఇదో ... ఇదే ఆఖరి సిగరెట్టు ... ప్రక్క షాపులోకి వెళ్ళి ఒక పెట్టె పట్రా ... బ్రాండు తెలుసుగా...?'

జ్ఞానసంబంధం చేతులో వున్న మాగజైన్ పేజీలు కదలడం లేదు. సిగరెట్టు గట్టిగా దమ్ము లాగుతూ, ఏదో మాంఛి బొమ్మమీద కళ్ళన్నీ నిలిపి వళ్ళు మరిచి పోతున్నాడు. చివరి కంటా కాలిన సిగరెట్టు చుర్రుమంది. ఉలిక్కి పడ్డాడు. పడి—

ఆ కోపం ప్రేమారావు మీద చూపిస్తూ 'ఏం వినపడిందా?' అన్నాడు.

అతని చూపు ప్రేమారావుకి అలవాటే. మరో సారయితే వెంటనే పరుగెత్తికెళ్ళి సిగరెట్టు పెట్టె తెచ్చిచ్చే వాడేగాని...ఈ సారి మాత్రం కూర్చున్న చోటు నుంచి కదల్లేదు.

జ్ఞానసంబంధం కలవరపడ్డాడు.

ఉచిత సలహాలు పేరుమీద ప్రేమారావు దగ్గర్నుంచి డబ్బు గుంజుతూ వుంటాడు జ్ఞానసంబంధం.

ప్రేమారావుకు ప్రేమ పిచ్చి. ఆ పిచ్చిని తనకి అనుకూలంగా వినియోగించుకుంటూ వుంటాడు జ్ఞానసంబంధం.

ప్రేమారావు ఎప్పుడూ అతని మాటని తలమీద పెట్టుకు మొయ్యడం కద్దు. కాని, ఇవ్వాళ సూర్యుడు పశ్చిమ దిక్కున ఉదయించాడు!

ఈ సారి ప్రేమారావు చాలా సీరియస్‌గా వున్నాడనుకుని—ప్రసన్నుడ్ని చేసుకోకపోతే సిగరెట్టు పెట్టె దక్కదనుకుని ముఖమంతా నవ్వు పులుముకున్నాడు.

'నువ్వు అన్నిటికీ నవ్వుతావ్... ఇన్నాళ్ళు నుంచి కలిసి వుంటున్నాం...నీకు నా మీద కనీసం సానుభూతయినా ఏర్పడలేదా అంటే — తలుచుకుంటే నాకే బాధగా వుంది...'

అన్నాడు ప్రేమారావు అతన్ని ఆహ్వానం చేసుకోని,

'ఇంతకీ ఏమిటంటావ్...? నన్ను నవ్వొద్దంటావా...? ఇదో మానేస్తున్నా సరేనా?'

'ఏడ్చినట్టుగా వుంది...అసలు నా బాధేమీ నీకు పట్టినట్టే లేదే...?'

'ప్రేమా...నీ మాటలు నాలో శూలాల్లా దిగుతున్నాయని నీకు తెలుసా...? తెలియదు. తెలిస్తే అలా ఎందుకంటావ్? అసవు. నేను నా నోటితో నువ్వడక్కుండా ఏమీ చెప్పను గానీ...నీకోసం నేనేమీ చెయ్యడం లేదంటావ్...? సూరేఖాంతం పుట్టు పూర్వోత్తరాల దగ్గర్నుంచి నీ కందించాను. మీనాక్షి చిత్రావర్ణు. నీ ముందునుంచి తిరగేసుకోమన్నాను...ఇక వెం కు బా యి సంగతి సరేసరి...నేరుగా నీకే పరిచయం చేశాను...'

ఏకరువు పెడుతున్న జ్ఞానసంబంధాన్ని ఆపి—

'అవును...అందరి వివరాలూ అందజేశావ్...ఎందుకూ? వాళ్ళు అసలు ఆడపిల్లలేనా...? ఛా...సూరేఖాంతం పొట్టిగున్నక్క..., మీనాక్షివి పిల్లికళ్ళు..., వెంకూబాయికి వంకరకాళ్ళు...ఛాఛా...నీకు ఇలాంటివాళ్ళకంటే ఎవరూ అందంగానే కనిపించరు కాబోలు...వెరీ పూర్ టేస్ట్...వీళ్ళందర్నీ చూసి...చూసి...నాకసలు పెళ్ళి చేసుకోవాలనే తలంపే పోతోంది...'

'అన్నన్నా...అంత కఠినమైన నిర్ణయానికి మాత్రం రాకు...'

'మరి లేకపోతే ఏమిటోయ్...? లోకంలో ఇంతమంది ఆడపిల్లలున్నారు...కాలేజీలో ఇంతమంది అప్సరసలున్నారూ...రోడ్డుమీద పోతుంటే నూటికి తొంభయ్ మంది ఆడపిల్లలేనాయె...ఇంటిముందూ, ఇంటివెనక...చుట్టూ... వూరు వూరంతా ఆడప్లిలేనాయె...ఒక్క అందమైన పిల్ల, ...నన్ను ప్రేమించొచ్చుగా ... నేనింతగా పరితపించిపోతున్నానా...? అబ్బే ఈ ఆడపిల్లలికి బొత్తిగా సాటి హృదయాన్ని అర్థం చేసుకునే తెలివితేటల్లేవోయ్...ఇందాక వస్తుంటే మందారబాల తగిలింది. పంజాబ్ మెయిలులా నడిచి ఇంటికి వస్తోంది. ఎక్కడికెళ్ళిందో ఏమో...నేనూ తన వెనకే వస్తున్నానా...? పూర్తిగా కాకపోతే కొంచెమైనా వెనక్కి తిరిగి చూడొచ్చునా...? అదేం కాదు.. రంయ్యి రంయ్యిమంటూ వూహించుకుంటూ పరుగెత్తింది. ...ఇంతకంటె అన్యాయమేమన్నా వుందా...? చెప్పు జ్ఞానం...చెప్పు...'

'మై పూర్ ప్రేమా...బాధపడకు బాధపడకు...నీకిలాంటి ఇక్కట్లు వస్తాయనే నేను గాఢంగా ఆలోచిస్తు కూర్చున్నాను...నువ్వు వచ్చావ్...గాలి వానలా...థాటంతా పోయింది. వెళ్ళు ఒక సిగరెట్ పెట్టె పట్రా...వెళ్ళు...'

'నేను వెళ్ళను. నీ బోడిథాట్ల కోసం ఇప్పటికే బోల్డంత తగలెట్టాను. ఇక తగలెట్టదల్చుకోలేదు...నాకు ప్రేమా వద్దు, గీమా వద్దు. నేనసలు పెళ్ళే చేసుకోను. ఇప్పుడే బామ్మకి ఉత్తరం రాసేస్తున్నాను...'

'వద్దు...వద్దు... ఆ పని మాత్రం చెయ్యకు. మీ బామ్మ అసలే అంతంత మాత్రం. గుండె పగుల్తుం దొక్కసారిగా... నామాట విను...'

'నువ్వేమైనా చెప్పు ... నేను పెళ్ళి మాత్రం ఇక ఛస్తే చేసుకుదల్చుకోలేదు...వేటాడి వేటాడి విసుగెత్తిపోయాను. నువ్వు నన్నింక మాటాడించకు...ఆ...అంతే...!'

ఒకసారి అతన్ని నఖశిఖ పర్యంతం చూశాడు జ్ఞానసంబంధం—

'సరే అయితే ... విశాలాక్షితో చెప్పేస్తాను...నువ్వేదో భ్రమపడుతున్నావుగాని...మావాడు నిన్ను ప్రేమించడంలేదు అవటాని...'

'నువ్వూ... ఆ ప్లాట్‌ఫారం పక్కే కలిసి గంగలో దూకండి ... నాకేం అభ్యంతరం లేదు...వెళ్ళు...'

'అయితే సువర్చల...?'

'ఏడ్చింది...! ఆఁ...ఆఁ...ఏమన్నావ్...? సువర్చలా ... నువ్వన్నది సువర్చల గురించేనా...? సువర్చల పేరు నీ నోట్లోంచి వచ్చిందా...? నిజమా...? హా సువర్చలా... ఇవ్వేళ ఎంత సుదినమూ...?'




'చూశావా మరి ... ఇంతవరకు నన్నొక చచ్చు దద్దమ్మకింద జమకట్టావ్ ... నేనెప్పుడూ ఏంచేసినా నీమేలు గురించే, నీమంచి గురించే చేస్తుంటాను ... ఇంతకాలంనుంచి కలిసుంటున్నాం ... ఆమాత్రం అర్థం చేసుకోలేకపోయావా చెప్పు ... ?'

కాలరెత్తుకుని తల ఒక పక్కకి ఎత్తి దర్పంగా ఉపన్యసిస్తున్న జ్ఞానసంబంధాన్ని అలానే వదిలి అమాంతం బయటకి పరుగెత్తుకెళ్ళాడు ప్రేమారావు.

ప్రేమారావు అలా పరుగెత్తుకెళ్ళడం జ్ఞానసంబంధాన్ని కాస్సేపు ఆశ్చర్య చకితుణ్ని చేసింది. 'కొంపతీసి సువర్చల

[illegible]కి వయిగెత్తలేదు కదా...?' అడుగుతున్నాడు మళ్ళీ.

అతని అనుకోవటం పూర్తికాకుండానే ప్రేమారావు రామబాణంలా తిరిగొచ్చాడు.

అతనివేళ్ళలో సిగరెట్టు పెట్టె చూసి జ్ఞానసంబంధం ముఖం ఏనుగుముఖమంత యింది.

'చెప్పు...చెప్పు...సువర్ణ ఏమంది...? నన్ను ప్రేమిస్తున్నానందా? ఎక్కడ కలుసుకోమంది...? ఎప్పుడు...? వసయ్యా నీకు ఒక్క 'ప్లే' కూడా లేకుండా వాష్ కొట్టావే...ఎలా...?'

అని బాధ బాధపడిపోతున్న ప్రేమారావుని చూసి జ్ఞానసంబంధం కూడా బాధపడ్డాడు. అతని బాధ ప్రేమారావు గురించి కాదు ... కాళ్ళని మానుకున్ని కాళ్ళి చూసుకుని బాధపడుతున్నాడు.

'ఏం...చెప్పవేం...?' అన్నాడు ప్రేమారావు అతన్ని కదిపి.

'నువ్వు చెప్పు చెప్పంటే ... జ్ఞాపకం వచ్చిందోయ్...' అంటూ పాదాల్ని చేతితో రాసుకుని...

'వెధవ చెప్పులు. ఎన్నిసార్లు కుట్టించినా ... తెగిపోతున్నాయని [illegible] ...ఎలా [illegible] చూడు...' అన్నాడు.

ప్రేమారావుకి అర్థమైంది. అతని కంత త్వరంగా [illegible]

'ఏదైతే అమ్మాయిద్దరిలాగా చెప్పు...' అన్నాడు.

# హా...సువర్ణలా...!

జ్ఞానసంబంధం ప్రసన్నుడయ్యాడు.

'ఇప్పుడు దేన్ని గురించి మాట్లాడు కుంటున్నాం...?'

అన్నాడు తాపీగా సిగరెట్టు పెట్టెలోంచి ఒకటి అందుకుంటూ...

ప్రేమారావుకి విసుగేసింది.

అగ్గిపెట్టెందుకని, సిగరెట్టు అతని నోట్లో కుక్కి అంటించాడు.

గట్టిగా ఒక దమ్ములాగి 'ఏమిటంటావ్...?' అన్నాడు జ్ఞానసంబంధం.

ప్రేమారావుకి నిజంగా కోపమొచ్చింది.

'వెధవ పోజు మున్ననూ... సువర్ణల గురించి చెప్పెదుద్దూ...' అన్నాడు,

'ఊఁ...అవును కదూ...ఇప్పుడు మనం సువర్ణల గురించి మాట్లాడుకుంటున్నాం... అవును ... సెకండ్ మెయిన్‌రోడ్డులో పదో నెంబరు బంగళా...చుట్టూ ఎత్తయిన ప్రహరీ... పెద్దదైన ముఖ్యాలగేటు, గేటు దగ్గర గూర్ఖా ... ఆ లోపల తెల్లని పాలరాయిలాంటి మేడ ... చాలా బాగుం టుందిలే...'

'ఏడ్చినట్టుగా వుంది ... ఆ విషయాలన్నీ ఇప్పుడెవడడిగాడురా...? అవన్నీ నాకు తెలియవనా...? బిల్డింగు చుట్టూ అందమైన పూలమొక్కలు కూడా వున్నాయి... అవన్నీ నాకు తెలుసులే. సువర్ణల ఏమందో చెప్పు...'

'సువర్ణల ఏమన్నా అందని నేనెప్పుడు చెప్పాను అన్నానా...?'

అన్నాడు గత సంభాషణ గుర్తు చేసు కుంటూ...

'ఆమె ఏమన్నా అన్నదని నువ్వని లేదోయ్...కాని...ఆమె పేరు నీ నోటంట వచ్చింది. నీ నోటితో పూర్తికి రాకుగా... చెప్పు...వివరంగా చెప్పు...'

'అనక 'ఫుట్‌నోట్' చెప్పులు కుట్టిస్తే కోమోనోయ్...'

'ఇదో జ్ఞానం...! నాకాళ్ళ కోసం తెప్పించకు...'

అంటూ కాయ్యమని లేచాడు ప్రేమారావు...

ప్రేమారావు కోపం తారస్థాయిని అందుకుంటుందని గ్రహించిన జ్ఞానసంబంధం—

'మంచి నీళ్ళందుకో' అన్నాడు.

ఇచ్చాడు ప్రేమారావు.

'మొన్న క్రికెట్ మ్యాచ్ అయింది గుర్తుందా...?'

'ఇప్పుడు క్రికెట్ మ్యాచ్ సంగతెం దుకు?'

'అబ్బ...చెప్పేది సరిగా వినిపించుకోవు... అడిగిందానికి సరిగ్గా సమాధానం చెప్పవు... మధ్యలో అడ్డుపుల్లలా మాట్లాడినా...'

'అయితే చెప్పు...ఊఁ...అయింది.'

'అయింది కదూ...? అమ్మాయిలందరి తోనూ సువర్ణ వెలిగి పోయింది గుర్తుందా?'

'గుర్తుందా ...! నువ్వనేది బాగానే వుంది. ఆమె ఎక్కడ వున్నా నేను పసి గడతాను...'

'అవును కదా...? నిన్ను అదేపనిగా చూడసాగింది...'


ఉక్కిరి బిక్కిరయ్యాడు ప్రేమారావు.

'నిజమా...నాకింతవరకు ఎందుకు చెప్ప లేదు...'

'నేనప్పుడో ఒక నిర్ణయానికి రాలేక పోయాను. ఇవ్వాళ నిర్ధారణ చేసుకున్నాను కనుక నీతో చెప్తున్నాను..'

'నీ సోది తర్వాత..., అసలు విషయం చెబుదూ...?'

'మనం ఎక్కడ వున్నాం...క్రికెట్ మ్యాచ్‌లో కదూ...? ఊఁ...సువర్ణల నిన్ను తదేకంగా చూడసాగింది. నువ్వేమో ఏదో వూహాలోకంలో తేలాడుతున్నావ్... నేను ఆమెనే గమనిస్తూ కూర్చున్నాను,



మువ్వామె వైపు చూశావో లేదో...వెంటనే చూపు మరల్చేసుకుంది...అప్పుడెంత అందంగా వుందనుకున్నావ్...అలాంటి చూపు నామీద ఎవరన్నా ప్రసరింపజేస్తారని ఎన్నాళ్ళనుంచో కాచుక్కూచున్నాను... కాని...ఏం లాభం...ఎలాగైనా నువ్వు చాలా అదృష్టవంతుడివోయ్... ప్రేమా రావ్...'

'నీ కామెంటరీ తర్వాజ్జెబుదువు గాని... ముందు సువర్చల సంగతి చెప్పవోయ్...'

'ఆఁ...అదే చెబుతున్నా...చెబుతున్నా... అప్పుడేమో— ఏదో మామూలుగానే... అందరి ఆడపిల్లల్లానే చూసిందను కున్నాను. ఇవ్వాళ ఆ చూపుకి అర్థమేమిటో కరతలామలకమైపోయింది...'

'ఎలా...?'

'ఇదే... పొద్దున్నే బాల్కనీలో నిలబడి పళ్ళు తోముకుంటున్నాను. సువర్చల రోడ్డుమీదనుంచి వెళ్ళడం చూశాను వెంటనే క్రిందికి దిగొచ్చి ఆమెకంట బడా లని ప్రయత్నించాను. అబ్బే—నా ప్రయత్నం అవసరం లేకుండానే ఆమెకి ఆమెగానే మన రూమ్‌కి ఎదురుగ్గా వచ్చి నిలబడింది. నన్ను చూడగానే ఎంతగా సిగ్గుపడిపోయిందనీ... 'ఏమండీ...మరి...మరి...మీ స్నేహితుడుగారూ... ఆయన... పేరేమిటో తెలియదు...ఆయనగారు... ఎక్కడండీ వుంటారు...?' అంది. లోపలి ఆశ్చర్యాన్ని లోపలే అణుచుకుని 'ప్రేమారావా?' అన్నాను...ఆమె లోపలి ఏదో గొణుక్కుంది. బహుశా నీ పేరునుగురించి అయి వుంటుందిలే...ఎంత మంచిపేరు అనుకుని.. తియ్యగా నోట్లో పిప్పర్మెంటు బిళ్ళలా కరగేసుకుని వుంటుంది, అప్పుడు నేనన్నాను '...వాడు నా ఫ్రెండేనండీ...ఒకే కంచంలో తింటున్నాం...ఒకే మంచంలో పడుకొంటాం...రుజువు కావాలంటే లోపలికి రండి చూపిస్తాను...' అన్నాను...అక్కర్లేదంది ఆమె...అప్పుడు మళ్ళా నీ గురించి అడిగింది. 'లేదు...వాళ్ళ బామ్మని స్టేషన్లో దిగెట్టడానికి వెళ్ళాడు... అన్నాను'

'ఛీ...ఈ బామ్మకి ఎప్పుడూ దొరకనట్టు ఇవ్వాళే ప్రయాణానికి ముహూర్తం దొరికింది కాబోలు...లేకపోతే...'నా సువర్చ అని చూసివుండే వాడినికదా...నేను లేనని ఎంతగా బాధపడిపోయి వుంటుందో ఏమో... పాపం 'నా' సువర్చల...?'

అని పూరికే బాధపడిపోయాడు ప్రేమారావు.

ఏదో జ్ఞాపకం వచ్చినట్టు వులిక్కిపడ్డాడు జ్ఞానసంబంధం...

'అన్నట్టు నీకు ఉత్తరం రాలే...?'

అన్నాడు ప్రస్తావన మారుస్తున్నట్టుగా...


'ఏం వుత్తరం ...?'

అన్నాడు అయోమయంగా ప్రేమారావు.

'ఇదేనోయ్...సువర్చల రాశావంది...'

'అబ్బే నాకేం రాలేదే...?'

'నువ్వింతటి మిత్రద్రోహివనుకోలేదు



## గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తి పేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు <u>రాయరాదు</u> 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥



పండిత డి. గోపాలాచార్యులవారి

**బాలసార**

బిడ్డలకు
రుచికరమైన టానిక్కు
[illegible]నుండి ప్రసిద్ధిగాంచినది

**ఆయుర్వేదాశ్రమం**
ప్రైవేట్ లిమిటెడ్
100. జి.సి.రోడ్ మదరాసు 17



**టెరిలిన్ వస్త్రములు**

హెచ్చు ధరలవల్ల కొనుటకు వీలుగాని శ్రేష్టమైన ఆకర్షణీయమైన టెరిలిన్ వస్త్రములు మావద్ద లభించును. ప్రచారానికై తగ్గింపు ధరలో పాంట్‌షర్ట్‌గల ఒక సెట్టు రు. 25/- వంతున 3 నెలల వరకు అమ్మబడును. పోస్టేజి అదనం. ఇష్టంలేకున్న డబ్బు వాపస్ ఇవ్వబడును. వెంటనే ఇంగ్లీషులో వ్రాయండి.

MODERN AGENCIES (A-M.)
Purani Godown, Gaya.



**రు. 2790/- వరకు**

**సంపాదించండి.**

మా కో—ఆపరేటివ్ స్కీము ద్వారా 3 నెలలలోగా సంపాదించండి వివరములకు మరియు మీ పాలిసికి వ్రాయండి.

M. M. C. SCHEME (WAPM)
5A Ansari Road Delhi-6


# హా...స వర్చలా...!

'ప్రేమారావ్...'

అన్నాడు ఏడ్పు ముఖం పెట్టి జ్ఞానసంబంధం.

'అదేమిటి ?'

అన్నాడు ప్రేమారావు తెల్లబోయి.

'మరి కాకపోతే ఏమిటి చెప్పు...? నీ కోసం ఇంత కష్టపడుతున్నా ? నీకు సువర్చల ఉత్తరం రాస్తే నాతో చెప్పడానికి వెనకాడుతున్నావు అంటే ... ఇది మిత్రద్రోహం కాకపోతే ఏమిటి ?'

'లేదు జ్ఞానసంబంధం...మీ ఏసుతోడు ... నా కెలాంటి వుత్తరమూ రాలేదు...'

'నమ్మొచ్చునా ?'

'ఇంకా నమ్మలేవా...?'

వీధిలో పోస్టుమాన్‌నిచూసి దగ్గిరికెళ్ళాడు ఉత్సాహంగా ప్రేమారావు.

'జ్ఞానసంబంధమంటే మీరేనా ?' అన్నాడు పోస్టుమాన్...

ప్రేమారావు వెనక్కి తప్పుకొని జ్ఞానసంబంధాన్ని ముందుకు గెంటాడు.

ఎక్స్‌ప్రెస్ డెలివరీ కవర్ని సంతకం చేసుకుని తీసుకుని గబగబా చించి లోపల వుత్తరాన్ని తీశాడు. 'ఇది నీకే...' అని ప్రేమారావు కిచ్చాడు.

ముందు, కింద సంతకం చూశాడు. ఉత్తరాన్ని అలానే వదిలి వెనక్కి వాలిపోయాడు ప్రేమారావు.

ముఖంమీద నీళ్ళుచల్లి అతన్ని లేపాడు జ్ఞానసంబంధం.

లేస్తూనే... 'ఏదీ ఉత్తరం ... ఏదీ ఉత్తరం' అంటూ హడావిడి చేసేశాడు.

ఉత్తరం చేతిలోకి తీసుకుని ఆనందాశ్రువులు రాల్చేశాడు...

'ప్రియాతి ప్రియమైన శ్రీవారికి ...

నేను మీ దృష్టికి అంది వుండను నన్ను నేను పరిచయం చేసుకోనివ్వండి. నా పేరు సువర్చల. మీ కాలేజీలోనే చదువుతున్నాను. మీరు నన్ను ఎంతగా ఆకర్షించారో ఈ చాలీ చాలని తెలుగు భాషలో ఎలా చెప్పగలను ? నా హృదయ ఫలకంమీద మీ బింబాన్ని ముద్రించుకున్నాను. ఎప్పుడూ మీ గురించిన తలపుల్లోనే నన్ను నేను మరచిపోతూ వుంటాను. రాత్రి నిద్ర పట్టదు. తింటే అన్నం సయించదు. రాత్రిపూట కలవరిస్తున్నాననికూడా డాక్టర్ అంటున్నారు. ఇంతగా నన్ను బాధ పెడుతున్నారు మీరు. నేనీ విరహాన్ని ఎంత కాలం భరించను ? వెంటనే వచ్చి మా నాన్నతో మాట్లాడండి ... సాయంత్రం వస్తారుకదూ...నన్ను స్వీకరిస్తారుకదూ...!

మీ పాదాలవద్ద ఇంత చోటు కోసం
ఎదురుచూసే,
మీ
సువర్చల.

దొంగచాటుగా వుత్తరాన్ని చదివిన జ్ఞానసంబంధం పట్టరాని సంతోషాన్ని ప్రకటించాడు, 'నడు హోటల్‌కి' అని ఒక ఖరీదయిన హోటల్‌కి నడిపించి ఒళ్ళు తెలియనంతగా తిని, ప్రేమారావుచేత తినిపించాడు.

ప్రేమారావు ఆనందానికి అవధుల్లేని కారణంగా ఆ రోజు ఎంత ఖర్చుచేశాడో లెక్కా జమా లేదు.

మిగతా కార్యక్రమం కోసం జ్ఞానసంబంధం అతనిదగ్గర బోల్డంత ఫీజు గుంజుకుంటున్నాడు!

ఎలాగైతేనేం?

సాయంత్రమయింది.

ప్రేమారావుకి ఆ సాయంత్రం కొన్ని యుగాలకి వచ్చిందనుకున్నాడు. క్షణాలమీద సాయంత్రమొచ్చేసినట్టుగా భావించాడు జ్ఞానసంబంధం. చిత్రం !

ఆ రోడ్డు, ఎత్తుగోడల ప్రహరీ, పొడవు ఊచల గేటు, యముడిలాంటి గూర్ఖా ప్రేమారావుకి కొత్తేమీ కాదు.

అయితే ఇదివరకు ఆ భవనం వైపు బెరుకు బెరుగ్గా చూసేవాడు. ఇప్పుడు అతి ధైర్యంగా చూశాడు.

చూసి— వేరుగా బీడీ కాల్చుకుంటున్న గుర్ఖాను పట్టించుకోకుండా — కొద్దిగా తెరచివున్న గేట్లోంచి లోపలికి వెళ్ళబోయాడు.

ఎక్కడో కుక్క మొరిగినట్టయి ఉలిక్కిపడ్డాడు ప్రేమారావు. వెనక్కి తిరిగి చూశాడు. దూరంగా జ్ఞానసంబంధం 'భయంలేదు, లోపలికి వెళ్ళిపో' అన్నట్టుగా చేయూపడం కనిపించింది.

ముందుకు అడుగువేశాడో లేదో భుజం మీద ఎవరిదో చెయ్యి పడినట్టయింది. చెయ్యి పడ్డమేమిటి గూర్ఖా అతని జబ్బ పట్టు

అన్నాడు!

'నేనిక్కడున్నది నీలాంటి వాళ్ళకోసమే నోయ్...చెప్పు...ఎవరు కావాలి?' అన్నాడు నిర్లక్ష్యంగా చూస్తూ వాడు.

ఊహించుకున్నందుకు అనుమానంగానే ఉన్నా నిర్లిప్తత చెందింది వాడు.

లాఠీ చేత పట్టుకున్న గూర్ఖా చెప్పేదున్నా— ఈ ఇంటి అల్లుడైపోయి వచ్చినా కొళ్ళట్టుకుంటాడు వెధవ— ఆ మొగాడు ఈ ఇల్లువ్వలో ప్రస్తుతం లేడనుకున్నాడు.

గుర్ఖా అదేమీ అర్థం చేసుకున్నట్లు కనిపించలేదు.

'మాట్లాడవేం...? ఎవరు కావాలి?' అన్నాడు హుంకరిస్తూ.

'ప్రాస్పెక్ట్...చిడిపి శం. సంఘటన ఒక చిన్న అమ్మెన స్పష్టంగా వుండిపోతుంది. చెప్పేదున్న ఇంటి అల్లుడినైనప్పుడుకూడా నన్ను చూసినప్పుడల్లా -- ఇదే సంఘటన నీడ మనసులో మెదిలి రంపాలో కోస్తుంది... పోనీయు వెధవని' అనుకున్నాడు.

మళ్ళీ అదిలిస్తాడేమోనని భయంవేసి—

'మిస్టర్...' అన్నాడు ధైర్యం చేసి...

'అయ్...' అన్నాడు అప్పటి కిలాంటి కుర్రకారు నెంబర్లో రుచిచూపిన గూర్ఖా.

వాడిని లెక్కచేసే పెద్దాడు కాదుగాని...వాడి కంఠం ప్రతిధ్వని వణికించినమాట వాస్తవం...వాడికే కంఠంతోనే—

'కల్నల్ ... భైరవమూర్తి... గార్ని... చూడాలి...' అన్నాడు.

'మువ్వు వస్తున్నట్లు ముందు ఆయనికి తెలుసా?' అన్నాడు గూర్ఖా. స్వరంలో మార్పులేదు.

'తెలియదు...' అందామనుకుని మళ్ళీ ఏం అడ్డు చెబుతాడోనని 'తెలుసు' అనేశాడు.

గుర్ఖా గేటు ఎడం చేయడంతోనే ఇంత వూపిరి పీల్చుకుని లోపలికి వెళ్ళాడు ఆ గది చాలా విశాలంగా వుంది. ఎవరూ మనుషులున్న జాడ లేదు చుట్టూ ఏవేవో అడవి మృగాలున్నాయి. అన్నీ ఉత్తవే...! అది ఇల్లులా లేదసలు ఒక మ్యూజియంలా వుంది. ఎక్కడా ఏ అలికిడీ వినిపించలేదు.

కాసేపు అలాగే నిలబడ్డాడు.

అంతలో ఎక్కడి నుంచో సింహనాదం వినిపించింది.

నోరు విప్పి వున్న సింహాన్ని చూశాడు. సింహంలో ప్రాణమున్నట్లు తోచలేదు.

'ఏమిటది...?' అన్న పురుష సింహం మెట్లు దిగుతూ కనిపించింది!

'ఆయనంత మనిషిని జీవితాల్లో చెప్పితే ఎక్కడా చూసినట్లు కనిపించలేదు ప్రేమరావుకి. ఆయన్ని చూస్తూనే జడుసుకున్నాడు. మాటలు పెగ


ఓం! తత్! సత్!

సుఖ జీవిత సేవ

"సిద్ధ వైద్య మహిమ"

సిద్ధుల పాటిజెని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి

'మేల్ మాయిల్ మందు'

(Regd)



దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దుర్లు, పొక్కులు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమురులు, నరాదితో పొడిచినట్లు నొప్పి లేకుండుట, చిన్నపడి బొబ్బలు గిలిగినా తెలియకుండుట, దుర్నీరు చర్మ అవయవములందు వ్యాపించి, రక్తముతో కలిసి నొప్పి కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధమూలు, పాదము నందు పళ్ళవు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వేళ్ళు తగ్గుట, ముక్కు పొళ్ళవడుట, చూచుటకు వికారము పుట్టించు రణములు (అన్ని సంబంధము) సీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) మాత్ర, లేహ్యము రు. 11/- తపాల ఖర్చు రు. 2.50

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 5/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

6/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)





ల్తాయా...?'

'ఎవరు కావాలి...' అన్నాడు సింహం.

'సు...మ్మ...రి...రి...'

'ఏమిటా సరిగమలు? ఎవరు నువ్వు?' అన్నాడు మళ్ళీ. అతని కంఠంలో ఎక్కడా మెత్తదనం లేదు. డబ్బాలో రాళ్ళేసి ఆడించినట్టుగా వస్తున్నాయి అతని మాటలు.

'మరీ...మరీ...'

'ఇక్కడ మరీ మరీ అనే వాళ్ళెవరూ లేరు. నువ్వే మరీ మరీవయితే ... ఎందు కొచ్చావో చెప్పు...'

ఈ చిట్టుకయినా తనలో తను నవ్వు కుంటూ — ఆ నవ్వు ముఖం చూపిస్తా డేమో ... ధైర్యాన్ని పుంజుకోవచ్చు—అను కున్నాడు ప్రేమారావు.

అబ్బే...అలా వంగే మనిషికాదు ... అంతే గంభీరంగా చూస్తున్నాడు.

'ఏమిటలా చూస్తావ్...?'

'నేను మీ...మీ కోసమే వచ్చానండి...'

'నా పేరేమిటో తెలుసా?'

'తెలుసండి ... భైరవండి ... మూర్తి గారండి...'

'ముందుగా అప్పాయింట్‌మెంట్ తీసు కుని నన్ను కలవాలని తెలుసా?'

'తెలుసండి...తెలియదండి...'

'ఏ సణ గుడు కట్టిపెట్టు. ఇప్పుడు చెప్పు, ఏం కావాలి...?'

దేవుడు వరమడిగితే భక్తుడు కోరు కున్నట్టుగా టక్కున చెప్పేశాడు ప్రేమా రావు.

'సువర్చలండి...'

'ఆఁయ్...'

'అదేనండి...సువర్చల పెళ్ళి విషయంలో అడగడానికి వచ్చానండి...'

'మరిందాకట నుంచి అలా చెప్పవేం? కూర్చో... ఆఁ... ఇప్పుడు చెప్పు ... నీకు తెలుసున్నట్టాయి ఎవరన్నా వున్నారా...?'

ప్రేమారావు తేలిక బడ్డాడు. వెంటనే సిగ్గు కూడా పడ్డాడు.

'ఎవరో కాదండి...మీ ముందు కూర్చున్న వాడేనండి...'

అన్నాడు తన తెలివికి తనే మురిసి పోతూ...

'ఠ్నో...!!' అని గర్జించాడు భైరవ మూర్తి.

# హా...సువర్చలా...!

'నా పేరు తెలుసుగా...కలనల్...భైరవ మూర్తి అన్న పేరు విని ఇక్కడికి వచ్చావా...? ఎన్ని గుండెలున్నయిరా నీకు ...నా అంతటి వాడిని నేను ... ఛోటా నాగన్నని. నువ్వు మా అమ్మాయిని పెళ్ళి చేసుకుంటా నంటావా...? ఎన్ని గుండె లున్నయిరా... నీకు...? ఖబడ్దార్... కదిలే వంటే కాల్చేస్తా... రాస్కెల్...'

అన్నాడు పైన్యాన్ని పురిగొల్పినట్టు గానే.

నిలువునా కంపించిపోయాడు ప్రేమా రావు.

'బలవంత్‌సింగ్...' అని అరిచాడు పిడుగుపడినట్టుగా భైరవమూర్తి.

గేటుదగ్గర కావలావున్న గూర్ఖా బల వంత్‌సింగ్ 'జీ హుజూర్' అంటూ అతని ముందు తలవొంచి నిలబడ్డాడు.

వాడిపేరులో వున్నంతపనీ చేసేస్తాడని పసిగట్టిన ప్రేమారావు తప్పనిసరిగా ధైర్యం తెచ్చుకుని...

'అవునండి...మరండీ...సువర్చలగారండి ...నాకండి...ప్రేమలేఖండి...రాశారండి...'

అన్నాడు ఎలాగో నోరు పెగుల్చుకుని.

'ఛాత్రి...ఏమిటా ప్రేలాపన...నువ్వెవ రితో మాట్లాడుతున్నావో... తెలుసా...? ఒళ్ళు దగ్గరుంచుకునే మాట్లాడు తున్నావా... బలవంత్‌సింగ్... పాపం ఈ కుర్రాడు పిచ్చాసుపత్రినుంచి పారిపోయొచ్చి నట్టున్నాడు. తీసుకెళ్ళి అప్పగించు' అన్నాడు...




బలవంత్‌సింగ్ బలవంతం చేస్తుంటే... జేబులోంచి వుత్తరాన్ని తీసి అవర భైరవ మూర్తి చేతులో వుంచాడు ప్రేమారావు.

అతను ఆగమన్నట్టు గూర్ఖాకి పంజ్ఞ చేసి—ఉత్తరాన్ని ఎగాదిగా చూశాడు.

'సువర్చలా...!'

అని పిలిచాడు.

'అవునండి...పిలవండి...పిలచి అడగండి కావలిస్తే...'

అన్నాడు గబగబా.

'నువ్వు తొందరపడకు...కొప్పేపు అలాగే వుండు...' అని ప్రేమారావు వది లిస్తూ—

'అమ్మాయ్...' అన్నాడు మళ్ళీ కొంచెం గట్టిగా.

'ఆఁ...వస్తున్నా డాడీ...'

లోపలినుంచి కోటివీణలు మోగాయి. అవి ప్రేమారావును పరవశంతో నింపి ధైర్యాన్నిచ్చాయి.

'వచ్చేప్పుడు గోడకి తగిలించి వుంటుంది పేకబెత్తంకూడా తీసుకురా...'

ప్రేమారావు ధైర్యం అమాంతం ఎగిరి పోయింది చాలా కంగారుపడ్డాడు.

'పేకబెత్తాన్ని పిలవ్వండి ... సువర్చల ఎందుకూ...?' అన్నాడు నంగినంగిగా.

భైరవమూర్తి అదేపనిగా నవ్వడం చూసి—తనేమన్నాడో సింహావలోకనం చేసు కున్న ప్రేమారావుకి నిలువునా చెమటలు పోశాయి.

'సువర్చలని పిలవండి ... పేకబెత్త మెందుకు...?' అన్నాడు మళ్ళీ.

ఈ లోపులో సువర్చల అక్కడికి రానే వచ్చింది.

చీకటిగావుంటే గదంతా వెలిగిపోయి వుండేది అనుకున్నాడు ప్రేమారావు. సువర్చల చేతిలో పేకబెత్తం లేకపోవడం చూసి — ఆమెకి తనమీదున్న ప్రేమకి జోహార్లర్పించాడు లోలోన.

'పేకబెత్తమెందుకు నాన్నా...?' అంటూ విగ్రహంలా నిలబడివున్న ప్రేమారావును చూసి...

ఒక నవ్వు విసిరేసింది.

ప్రేమారావు అయిపోయ్యాడు.

'ఇతను నీ కిదివరలోనే తెలుసా ?' అన్నాడు భైరవమూర్తి గుర్రుగా చూస్తూ.

'అవును డాడీ...మా కాలేజీలో చదువు

తున్నాడు: నన్ను తినేసేలా చూస్తుం వాడు...అందుకు బాగా జ్ఞాపకం...'

ప్రేమారావుకి ఆమె మాటలెందుకో రుచించలేదు...

భైరవమూర్తి కూతురిని ప్రేమారావుని ఎగాదిగా చూసి —

ఉత్తరం అందించాడు సువర్ణలకి.

సువర్ణల అది చదువుకుని ఒకటే నవ్వు. ఒకటేనవ్వు.

ఆ నవ్వు ప్రేమారావు వంటిమీద తేళ్లనీ జెర్రుల్నీ సృష్టించింది.

సువర్ణల నవ్వుతో శృతి కలిపాడు భైరవమూర్తి. ఆ యిద్దర్నీచూసి బలవంతసింగ్ కూడా ఆగలేక నవ్వసాగాడు.

ప్రేమారావుకి తనెక్కడున్నాడో తెలియలేదు...గోడలూ...వాకిలీ అంతా పరిశీలించి చూశాక—నిజమే ఇది సువర్ణల ఇల్లే అని పించి — సున్నంకొట్టినంతగా తెల్ల బోయాడు!

నవ్వు నాపుకున్న భైరవమూర్తి ముఖంలో ఒక్కసారిగా గంభీరం ముద్రించింది. ముఖమంతా కందగడ్డలా అయి, ముక్కు పుటాలు ఎగశాయి.

అసలే రాక్షసుడిలాంటి రూపు. దానికి తోడు ఈ దెయ్యం కళలుట్టిపడడంతో ప్రేమారావు ఝడుసు కున్నాడు: అక్కడి కక్కడే మాటనాలుగు ఓ గ్రీల బ్వర మొచ్చేసింది.

'బలవంత్‌సింగ్ ... ఈ బటాహోర్‌ని గేటవతలికి విసిరేయ్...'

అన్నాడు లోపలికి వెళ్ళిపోతూ.

బలవంత్‌సింగ్ స్వామిభక్తిని ప్రకటించడానికి తయారయ్యేసరికి సువర్ణలకి జాలేసింది. అతన్ని ఆ పని చెయ్యనివ్వకుండా అడ్డుపెట్టింది.

'మీరు చాలా అమాయకులు మిస్టర్... తొందరగా వెళ్ళిపొండి...'

అంది సానుభూతి పుట్టేపడగా. ప్రేమారావుకి ఏడుపొచ్చింది. గట్టిగా ఏడ్చేశాడు.

'బలవంత్‌సింగ్...!'

సింహగర్జనతో హడిలిపోయి వెనక్కి తిరగకుండా రూమ్‌లో కొచ్చిపడ్డాడు.

అప్పటివరకు అతని కిదంతా కలలా వుంది. కలల్లోకి దెయ్యాలొచ్చి అతన్ని భయపెట్టేవి. అంతకు తప్ప— నిజ జీవితంలో ఇంతగా భయపడ్డం ఇదే మొదటి సారి !

మంచంమీదపడి కసిదీరా ఏడ్చేశాడు· అతను మామూలు మనిషయ్యే టప్పటికి చాలా టైముపట్టింది.

జరిగింది తలపుకు వచ్చినప్పుడు వళ్లంతా జలదరించింది.

ఇలా ఎందుకు జరిగిందో అర్థంకాలేదు.

దూరంగా జ్ఞానసంబంధం ఈల విని పించింది. చాలా హుషారుగా వుంటే వుంటాడు!

అసంకల్పితంగా ప్రేమారావు పళ్ళు పట పట మన్నాయి.

'జ్ఞానసంబంధం...'

అన్నాడు బిగ్గరగా.

జ్ఞానసంబంధం అతనివైపు చూశాడు. ఎప్పుడూలేంది మాటలు/మంత్రం తడబడ్డాయి...

'సువర్ణల...ఇప్పుడే చెప్పింది ... వాళ్ళ డాడీదగ్గర నిజం చెప్పలేక పోయిందట... క్షమించమని...ప్రేమపూర్వకంగా...'

ప్రేమారావు అతన్ని తీక్షణంగా చూశాడు. జ్ఞానసంబంధం గోడకేసి చూస్తున్నాడు కాని...లేకపోతే మాడిపోయి వుండే వాడు!

కోపంతో వణికి పోయాడు ప్రేమారావు.

జ్ఞానబంధం పెట్టె బెడ్డింగు అవతలకి గిరవేసి తలుపులేనుకు కూర్చున్నాడు.

ప్రేమారావు కాలేజీకి వెళుతున్నప్పుడు జ్ఞానసంబంధం కనిపించాడు.

ఒళ్ళు మండిపోయింది.

అతను కనిపించినందుకు కాదు. అతని పక్కనే సువర్ణల కూర్చున్నందుకు. కారు నడుపుతున్న భైరవమూర్తి అతనితో నవ్వుతూ మాట్లాడుతున్నందుకు!! ●